క్లుప్తంగా

సత్యసాయి అవతార వైభవంపై బుర్రకథ



బుర్రకథ కళాకారులను సత్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు

రంగంపేట: సత్యసాయి అవతార వైభవంపై జిల్లా వ్యాప్తంగా బుర్ర కథల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు కోరారు. కోటపాడులో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కందర్ప వెంకట అమర్నాథ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఈ కార్యక్రమం నిర్వహించారు. సత్యసాయి కళావేదికపై గొర్రెల రాము, కృష్ణ, శ్రీనివాసరావు బృందం బుర్రకథ నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సత్య సాయి బాబా శతవర్ష జయంతి సందర్భంగా బాబా దివ్య లీలలు, అవతార విశిష్టతను గ్రామ గ్రామానా తెలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా వేదాధ్యయన సమన్వయకర్త కందర్ప శ్రీరామ్ శర్మ, సేవాదళ్ లీడర్ నర్ల శ్రీనివాసరావు, రంగంపేట సబ్ జోన్ బాలవికాస్ సమన్వయకర్త కందర్ప భానుమతి, జిల్లా విభాగం సమన్వయకర్త ఎల్. శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాల నిర్మాణానికి కృషి చేయాలి



కాండ్రేగులలో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి

పెదపూడి: స్వచ్ఛ గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ ఎంపీడీఓ మేడపాటి సత్యనారాయణరెడ్డి అన్నారు. కాండ్రేగుల గ్రామంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో తడి, పొడి చెత్త సేకరించే విధానాన్ని పరిశీలించారు. ఇంటింటా తిరిగి ప్లాస్టిక్ గ్లాసులు, వస్తువులు, టైర్లు, రుబ్బురోలు మొదలగు వాటిలో నీరు నిల్వ ఉండకూడదని, ఆ నీటిని ప్రజలతో తొలగింపచేశారు. అనంతరం సచివాలయం అధికారులకు పారిశుధ్య నిర్వహణపై సమీక్షించారు. కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి కర్రి విజయ శేఖర్ రెడ్డి, జేఏ సూర్యకళ, వీఆర్వో షేక్ కర్రిముల్లా, ఇంజినీరింగ్ అసిస్టెంట్ చంద్రదీప్, సీఆర్పీ అనుసూరి సూర్యకుమారి, ఏఎన్ఎం లావణ్య, సచివాలయ గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి లక్ష్మీసాహిత్య, వెల్ఫేర్ అసిస్టెంట్ శివ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా వాడండి



కొంకుదురులో వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవిచంద్ర కుమార్

బిక్కవోలు: వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని ఎస్సై వాసంశెట్టి రవిచంద్ర కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కొంకుదురులో అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్ వాడాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహన చోదకులు బీమా, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై వి.రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు

సీతానగరం: మండల కేంద్రమైన సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బంది శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్యుల సమ్మెకు సంఘీభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో వైఎస్ రాయుడు, పీహెచ్ఎన్ కె.ఆదిలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



శివగణేష్ (ఫైల్)

బిక్కవోలు: మండలంలోని కొంకుదురు- పైన గ్రామానికి వెళ్లే దారిలో దుర్గమ్మ ఆలయం వద్ద గురువారం రాత్రి ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై వాసంశెట్టి రవి చంద్ర కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. పందలపాకకి చెందిన వంటాకు శివగణేష్ (38) రైస్‌మిల్లులో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం పెదపూడి మండలం పైన గ్రామంలోని తన బంధువులు ఇంటికి బయలు దేరాడు. శివకుమార్ రాత్రయినా ఇంటికి రాకపోవడంతో భార్య రమ్య బంధువులకు ఫోన్ చేసింది. ఈ నేపథ్యంలో బంధువులు అంతా గాలించారు. కొంకుదురు శివారులోని దుర్గమ్మ ఆలయం చిన్న కాలువలో అతను పడి మృతిచెందినట్లు గుర్తించారు. రాత్రి సమయంలో కావడంతో బైకు వేగంగా వెళ్లడంతో అదుపుతప్పి కాలువలో పడిపోయాడని భావిస్తున్నారు. తలకు గాయం కావడంతో మృతి చెంది ఉంటారని ఎస్సై తెలిపారు. రమ్య వలంటీరుగా సేవలు అందించేది. తన భార్య, అమ్మాయి, బాబులతో శివగణేష్ ఎంతో ఆనందంగా ఉండేవాడని స్థానికులు చెబుతున్నారు.

పత్రికా స్వేచ్ఛపై కూటమి దాడి

- 'సాక్షి'పై వేధింపులు తగవు
- సర్కార్ తీరును ఖండించిన జర్నలిస్టులు



పెదపూడి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేధింపులే లక్ష్యంగా పాలన జరుగుతోంది. సర్కారు తప్పులను ఎత్తి చూపినా, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చినా టార్గెట్ చేసి ఇబ్బందుల పాలు చేస్తున్నారు. తాము చెప్పిందే వేదం, చేసిందే చట్టం అంటూ నియంతృత్వ పోకడలకు పోతున్నారు. దీనిలో భాగంగా 'సాక్షి' పత్రిక, ఎడిటర్, విలేకరులపై అక్రమ కేసులు బనాయించి, విచారణ పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటీవల జరిగిన నకిలీ మద్యం కేసుకు సంబంధించి వార్తలు రాశారన్న నేపంతో 'సాక్షి' పత్రిక ఎడిటర్ ఆర్.ధనంజయరెడ్డి, విలేకరులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. దీంతో కూటమి సర్కారు తీరును జర్నలిస్టు సంఘాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయి. ఇది పత్రిక స్వేచ్ఛకు సంకెళ్లు వేయడమేనని స్పష్టం చేస్తున్నాయి. దీనిలో భాగంగా సర్కారు తీరుపై విలేకరులు శుక్రవారం నిరసన తెలిపారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించి, వేధింపులకు గురి చేయడం అప్రజాస్వామికమని పెదపూడి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వల్లూరి వీర వెంకట సత్యనారాయణ అన్నారు. ఆయన, ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు పెదపూడి మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ పీవీ సీతాపతిరావుకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 'సాక్షి' ఎడిటర్ ఆర్.ధనంజయరెడ్డి, నెల్లూరు బ్యూరో మస్తాన్ రెడ్డిలపై అక్రమ కేసులు బనాయించడాన్ని ఖండిస్తున్నామన్నారు. వాటిని వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వారణాసి శ్రీనివాసు, రవి తదితరులు పాల్గొన్నారు.



పెదపూడిలో తహసీల్దార్ సీతాపతిరావుకు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టు ప్రతినిధులు

కూటమి పాలనలో అన్ని వర్గాలకూ కష్టాలే

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వేణు
- వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా సంతకాల సేకరణ

అనపర్తి: కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలూ కష్టాలు పడుతున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని పోలమూరులో మాజీ ఎమ్మెల్యే, పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచితో పాటు కూటమి ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం దోచుకోవడానికి, దాచుకోవడానికే పనిచేస్తుందన్నారు. గూగుల్ సంస్థకు రూ.20 వేల కోట్లకు పైగా రాయితీలు ఇచ్చిన చంద్రబాబు.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు కేవలం రూ.5 వేల కోట్లు కేటాయించ లేక ప్రైవేటుపరం చేస్తున్నారని దుయ్యబట్టారు. దానివల్ల పేదలకు వైద్య విద్య దూరమవుతుందని, భవిష్యత్తులో ప్రజారోగ్యానికి భరోసా ఉండదన్నారు. చంద్రబాబు సకాలంలో బిల్లులు చెల్లించకుండా ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతోందని, కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటుందని వేణు విమర్శించారు. రూ.99 విలువైన క్వార్టర్ మద్యాన్ని రూ.130కు విక్రయిస్తూ పేదలను దోచుకుంటున్నారన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటకరణను అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. సంతకాలు సేకరించిన తర్వాత వాటిని గవర్నర్‌కు సమర్పిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దోపిడీకి రాష్ట్రంలో వైద్యం, విద్యతో పాటు అన్ని రంగాలూ కుదేలు అయ్యాయన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనను తిప్పికొట్టాలన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడాల ధనలక్ష్మీ వెంకటరావు, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్షనేత సత్తి రామారెడ్డి, అనపర్తి జెడ్పీటీసీ సభ్యులు సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి. ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సత్తి కనకారెడ్డి, గ్రామ కన్వీనర్ మండ స్వామిచంద్రారెడ్డి (చందు), మాజీ సర్పంచ్ మేడపాటి గంగిరెడ్డి, తమలంపూడి ఆదిరెడ్డి, గుడాల మాచరరావు, పంచాయతీ వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.



పొలమూరులో మద్యం సీసాను చూపుతూ ప్రసంగిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి



మహేంద్రవాడలో సంతకాలు చేయిస్తున్న డాక్టర్ సూర్యనారాయణరెడ్డి



కొప్పవరంలో వృద్ధురాలికి కరపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

మహేంద్రవాడలో..

పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్య అందించడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఆ నిర్ణయాన్ని నిరసిస్తూ మహేంద్రవాడలో కోటి సంతకాల సేకరణ - రచ్చబండ కార్యక్రమం చేపట్టారు.

కొప్పవరంలో..

పాలన చేతకాక వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న అసమర్థ కూటమి ప్రభుత్వాన్ని.. కోటి సంతకాల కార్యక్రమం ద్వారా నిలదీద్దామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కొప్పవరంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా గత ప్రభుత్వంలో అప్పటి సీఎం జగన్ రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలకు అనుమతులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూడడం సిగ్గుచేటు అన్నారు. వైద్య విద్య అభ్యసించాలనుకునే విద్యార్థుల కోసం చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, అనపర్తి మండల కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు), కొప్పవరం గ్రామశాఖ అధ్యక్షులు సత్తి వెంకట్ రెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ తాడి సూరారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కర్రి సర్రెడ్డి, కొప్పవరం సొసైటీ మాజీ చైర్మన్ పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ మల్లిడి వీరరాఘవరెడ్డి, మండల కార్యదర్శి కర్రి విజయ భాస్కర రెడ్డి, సోషల్ మీడియా సభ్యులు దుర్గారెడ్డి, మహేంద్రవాడ నాయకులు సత్తి వెంకట్ రెడ్డి, జట్లరెడ్డి(అబ్బు), యూత్ కన్వీనర్ సబ్బెళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు సబ్బెళ్ల సత్యనారాయణరెడ్డి, మల్లిడి వీరవెంకట సత్యనారాయణరెడ్డి, మేడపాటి శ్రీనివాసరెడ్డి, కర్రి సూర్య ప్రకాశ్ రెడ్డి, సబ్బెళ్ల పెద్ద సత్తిరెడ్డి, తేతల అప్పారెడ్డి, సబ్బెళ్ల సత్తిరెడ్డి (కాలనీ) పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- జి.మామిడాడలో సంతకాల సేకరణ

పెదపూడి: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గమని వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి సర్కారు తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారన్నారు. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ శుక్రవారం జి.మామిడాడలో రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే నిలుపుదల చేసి, ప్రభుత్వమే వాటిని నిర్వహించాలని డిమాండ్‌తో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ తరపున నిర్వహిస్తున్నామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ, 108, 104 వాహనాలను ప్రవేశపెట్టి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించారన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను మరింత పకడ్బందీగా అమలు చేశారన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. వాటిలో ఐదింటి నిర్మాణం కూడా పూర్తయ్యిందన్నారు. అయితే ఆయా కాలేజీలను ప్రైవేటు పరం చేయడానికి కూటమి పూనుకుందన్నారు. దీనికి వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజలు సహకరించాలన్నారు. సంతకాల సేకరణ పూర్తయిన అనంతరం ఆ పత్రాలను గవర్నర్‌కు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, గ్రామ సర్పంచ్ లంక మున్ని, పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి మండ రాజారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి నాగుమళ్ల వీరభద్రరావు, మండల కన్వీనర్ గుత్తుల రమణ, పార్టీ నియోజకవర్గం ఎస్సీసెల్ కన్వీనర్ సాంబత్తుల చంటి, నందిక ప్రమీల, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, గ్రామ కన్వీనర్ మేడపాటి తాతారెడ్డి, కో కన్వీనర్ ద్వారంపూడి శ్రీనివాసారెడ్డి, పార్టీ నాయకులు కర్రి వీర్రెడ్డి, కర్రి శ్రీవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జి.మామిడాడలో సంతకం చేస్తున్న పార్టీ నాయకురాలు ప్రమీల, సంతకాలు సేకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

లక్ష గృహనామ సంకీర్తన జరగాలి

రంగంపేట: లక్ష గృహనామ సంకీర్తన జరిగేలా కృషి చేయాలని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు అన్నారు. ఈలకొలనులోని సత్య సాయి సమాజ సేవాకేంద్రంలో కన్వీనర్ తిక్కిశెట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం రాత్రి వంద పాటల భజన కార్యక్రమం నిర్వహించారు. సత్యసాయి శత వర్ష జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో బులుసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంటింటా భజనలు జరగటంతో ఆ కుటుంబ సభ్యులతో పాటు ఆ ప్రాంత వాసులు ఆధ్యాత్మిక చింతన ఉంటారన్నారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఆల్కాట్ గార్డెన్ సత్యసాయి సమాజ సేవా కేంద్ర కార్యదర్శి గంట హనుమంతరావు, సత్యసాయి సేవా సంస్థల జిల్లా సేవాదళ్ సహాయ సమన్వయకర్త తిక్కిశెట్టి గోవిందరాజులు, విద్యా విభాగ సమన్వయ కర్త ఎల్.శ్రీనివాసరాజు, సబ్జోన్ ఆధ్యాత్మిక విభాగం సమన్వయ కర్త తోటకూర సత్యనారాయణ, సిద్ధయ్య, నారాయణరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఇద్దరికి జైలు, జరిమానా

సీతానగరం: మండలంలోని కాటవరంలో జరిగిన దొంగతనం కేసులో రాజమహేంద్రవరం రూరల్ మండలం వెంకట నగరానికి చెందిన బండి ధర్మరాజు, సికిలే సూర్యచంద్రం (సురేంద్ర)కు మూడు నెలలు జైలు, రూ.5 వేల జరిమానా విధిస్తూ ఏడవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పి.బాబు తీర్పు చెప్పారు. ఈ వివరాలను ఎస్సై డి.రామ్ కుమార్ శుక్రవారం విలేకరులకు వివరించారు. 2021 నవంబర్ 29న కాటవరానికి చెందిన మేడిశెట్టి నాగరాజు ఇంటిలో జరిగిన దొంగతనంపై అప్పటి ఎస్సై శుభశేఖర్ కేసు నమోదు చేశారు. నిందితులు ధర్మరాజు, సూర్యచంద్రాన్ని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఓలేటి మహాలక్ష్మి వాదనలు వినిపించారు. దొంగతనం కేసు నిర్ధారణ కావడంతో నిందితులకు పైవిధంగా శిక్ష విధించారు. సాక్షులకు సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ ఎస్‌కే షరీఫ్‌ను నార్త్‌జోన్ డీఎస్పీ శ్రీకాంత్, కోరుకొండ సీఐ సత్యకిషోర్, ఎస్సై రామ్ కుమార్ అభినందించారు.



దొంగతనం కేసులో జైలు శిక్ష పడిన ధర్మరాజు, సూర్యచంద్రం

సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయ్‌పై దాడి దారుణం

రంగంపేట: సుప్రీంకోర్టు న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడి చేసిన దోషిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బయ్యారపు రాజేశ్వరరావు మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం రంగంపేటలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎల్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. రాజేశ్వరరావు మాట్లాడుతూ దేశ న్యాయవ్యవస్థపై దాడి జరిగిందంటే అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కూడా దాడి జరిగినట్లేనన్నారు. మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రంజిత్ కుమార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జాతీయ మాదిగ ఉద్యోగుల సంఘం నాయకుడు డాక్టర్ డి.సుబ్బారావు, జాతీయ మాదిగ లాయర్ల ఫెడరేషన్ నాయకుడు కొత్తపల్లి ప్రసాద్, జిల్లా మాదిగ లాయర్ల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గడ్డం చిట్టిరాజు, అనపర్తి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి దాసరి రవి కుమార్, రాజనగరం ఎమ్మార్పీఎస్ కో ఇన్‌చార్జి వేమగిరి నాగార్జున, రంగంపేట ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లేటి శేఖర్, ఉండ్రాశి జ్యోతి, వెంకట్రావు, కె.నారాయుడు, కుందేటి శ్రీను పాల్గొన్నారు.



రంగంపేటలో డిప్యూటీ తహసీల్దార్ రంజిత్ కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

విద్యుత్‌కు నేడు అంతరాయం

రాజానగరం: జి.యర్రంపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 33 కేవీ ద్వారపూడి ఆర్‌వీకే మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జి.యర్రంపాలెం, కొత్త తుంగపాడులకు విద్యుత్ సరఫరా ఉండదు. ఈ విషయాన్ని ఏపీఈపీడీసీఎల్ రాజమహేంద్రవరం రూరల్ ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఆపరేషన్) జేపీబీ నటరాజన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రంగంపేట: మండలం లోని పలు గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ రాజమహేంద్రవరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేపీబీ నటరాజన్ తెలిపారు. స్థానిక సబ్ స్టేషన్ మెయింటెనెన్స్, పెయింటింగ్ పనుల కోసం 11 కేవీ ఫీడర్ పరిధిలో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. కార్గిల్ ఇండస్ట్రీ, విజయ విశాఖ, రాయవరం, రామేశంపేట, వడిశలేరు, నల్లమిల్లి 33 కేవీ పవర్ గ్రిడ్ ఫీడర్లకు, రంగంపేట టౌన్, సుభద్రంపేట, దొడ్డిగుంట, వెంకటాపురం, చంద్రేడు, కోటపాడు గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న రాంబాబు, రమేష్ బాబు

సీతానగరం: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం కార్డియో పల్మనరీ రిసస్టేషన్ (సీపీఆర్)పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ పి.రాంబాబు, లైఫ్ మెంబర్లు డాక్టర్ సత్యం రమేష్ బాబు, ఎస్. శుభాకర్ సీపీఆర్ గురించి వివరించారు. ఇది అత్యవసర ప్రథమ చికిత్స మాత్రమేనని, తదుపరి ఆసుపత్రికి తరలించడం ఎంతో శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చిట్టిబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దొరబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

'నన్నయ'లో వర్క్‌షాప్



వర్క్‌షాపులో మాట్లాడుతున్న వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ

రాజానగరం: ప్రస్తుత కాలంలో 1 జీ నుంచి 5 జీ వరకూ సెల్యులార్ సాంకేతికత అభివృద్ధి చెందిన క్రమంలో విద్యార్థులు దానిపై పట్టును సాధించి, సమాజహితంగా ఎదగాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'సెల్యూలార్ 1 జీ నుంచి 5 జీ పరిణామ క్రమం, 6 జీ వైపు పయనం' అనే అంశంపై శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు, కన్వీనర్ పి. వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.31/2022 in O.S.No.396/2018

Between :

మిడతాని ఉమా సూర్యప్రభ, W/o. అప్పారావు, 50 సం॥లు, హిందు, హౌస్‌వైఫ్, డోర్ నెం.4-50, R.S.పేట, బిక్కవోలు, బిక్కవోలు మండలం, అనపర్తి DMC. - HDR

And

మేడా సూశరత్నం, W/o. వెంకట్రావు, 62 సం॥లు, వ్యాపారం, డోర్ నెం.4-144, R.S.పేట, బిక్కవోలు, బిక్కవోలు మండలం, అనపర్తి DMC. - JDR

ప్రకటన

పై నెంబరు EP దావా గ్రంథమునకు సంబంధించి ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి శ్రీకోర్టు వారి ఎదుట ది.10-11-2025న ఉదయం 10-30 ని.ల నుండి వేలం కాబడును. ఆశక్తిగలవారు వేలంలో పాల్గొనవలసినదిగా తెలియ జేయడమైనది.

SCHEDULE

District: East Godavari Sub-Registry: Biccavole
Mandal : Biccavole Village R. S. Peta, Biccavole

In R.S. Peta, Biccavole Gram Panchayat Limits, In R.S. Peta, Biccavole village, In R. S.No.76/2, In 4th Block, A RCC Building bearing Door No: 4-144, an extent of 95 Sq. Yards of site covered with A RCC Building, belongs to JDR is bounded by:

East : 18-04 Feet - Rajaveedhi
West : 18-04 Feet - Site belongs to Popuparthi Suryakantham
North : 46-00 Feet - Site belongs to Daggu Simhachalam and others
South : 46-00 Feet - Rajaveedhi

In the above stated boundaries an extent of 95 Sq. Yards of site covered with A RCC Building, doors, door frames, electrical fittings, fruit bearing trees, water ways, and all other easement rights there on.

DHR Value Rs: 4,00,000/- F.A. Value Rs: 25,00,000/-
JDR Value Rs : Not Given

Note : ది.వి. 09-06-2014న ఈ EPలో JDR అయిన మేడా సూశరత్నం గారు, RS పేట, బిక్కవోలు గ్రామమునకు చెందిన బాదిరెడ్డి అప్పెన్న గారి పేరున వ్రాయించి ఇచ్చిన రిజిష్టర్ తనఖాకు లోబడి వేలం జరుగును.

వేలం తేది : 10-11-2025 Further hearing: 17-11-2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

రామచంద్రపురం — శ్రీ T.V.నారాయణరెడ్డి
తేది : 18-10-2025 — DHR తరఫు అడ్వకేట్, అనపర్తి, 9849484239

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
లోకల్ ఆఫీస్ చిరునామా: డి.నెం. 6-12-6/1, [illegible] రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

[illegible]

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. [illegible] ప్రకాష్, [illegible] డి.నెం. 46-9-37, [illegible] రాజమహేంద్రవరం - 533101, తూర్పు గోదావరి జిల్లా. 2. [illegible] గోపాల కృష్ణ, [illegible] డి.నెం. 70-3వి-7/2, [illegible] కాకినాడ - 533005, కాకినాడ జిల్లా. 3. [illegible] వెంకట సత్యనారాయణ, [illegible] డి.నెం. 9-22-8, [illegible] రాజమహేంద్రవరం - 533101, తూర్పు గోదావరి జిల్లా.	13-06-2016 రూ. 35,00,000/- (అక్షరాలా ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	26-09-2025 ది. 26-09-2025 తేది నాటికి రూ. 1,55,10,521/- [illegible]

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. RAJA2TF1509290008, తేది: 29.09.2015

ఆస్తి వివరములు - RAJA2TF1509290008: [illegible]

[illegible]

ప్రదేశం: రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్